
ఆంధ్రజ్యోతి

హైదరాబాద్

20 పేజీలు



శనివారం 9-3-2013

ఆంధ్రజ్యోతి హైదరాబాద్

# భవిష్యత్తు ప్రీ ఇంజనీర్డ్ స్టీల్ భవన నిర్మాణాలదే

## నిర్మాణ వ్యయమూ తక్కువే- సమయం ఆదా : ఏసీసీఈ(ఐ) అధ్యక్షుడు బీఎస్‌సీ రావు

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: నిర్మాణ రంగంలో అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ప్రీ ఇంజనీర్డ్ స్టీల్ భవన నిర్మాణాలదే భవిష్యత్ అని ఏసీసీఈ (ఐ) అధ్యక్షుడు బీఎస్‌సీ రావు అన్నారు. నిర్మాణ సామగ్రి (ఇసుక, కంకర), కార్మికుల కొరత రియల్ రంగానికి అవరోధంగా మారిన నేపథ్యంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్ట్రక్చరల్ ఇంజనీర్స్ వరల్డ్ కాంగ్రెస్(ఇండియా చాప్టర్) ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రీ ఇంజనీర్డ్ అండ్ ప్రీకాస్ట్ కాంక్రీట్ స్ట్రక్చర్ సదస్సు-2013 శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో ప్రారంభమైంది.

మొదటి రోజు ప్రీ- ఇంజనీర్డ్ స్టీల్ బిల్డింగ్స్ అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, పలువురు వక్తలు మాట్లాడారు. ఇప్పటికే ఆ పరిజ్ఞానంతో నిర్మాణాలు చేపడుతోన్న కిర్బీ, జిందాల్ స్టీల్ అండ్ పవర్, పెబ్స్ తదితర సంస్థలు ప్రీ ఇంజనీర్డ్ స్టీల్ ఉత్పత్తులను వివరించాయి. 48గంటల్లో పంజాబ్‌లోని మొహాలీలో 10అంతస్థుల నిర్మాణ క్రమాన్ని డిజైనర్ డాక్టర్ పలాని వీడియో క్లిప్పింగ్స్ ద్వారా వివరించారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో పూర్తయిన భవన నిర్మాణాల క్రమాన్ని ఆయా సంస్థలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.

## సమయం, వ్యయం తక్కువ

ఈ సందర్భంగా ప్రీకాస్ట్ ఇంజనీర్స్ సొసైటీ వెబ్‌సైట్‌ను బీఎస్‌సీ రావు ఆవిష్కరించి మాట్లాడుతూ తక్కువ సమయం, వ్యయం, కార్మికులు ఎక్కువ సంఖ్యలో అవసరం లేకుండానే నిర్మాణాలు పూర్తిచేసేందుకు ఈ ఆధునిక పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. లైట్ గేజ్ స్టీల్ స్ట్రక్చర్స్‌తో స్పీడ్ ఫ్లోరింగ్‌లో భాగంగా తక్కువ వ్యవధిలో శ్లాబ్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ పి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ సరైన ఇంజనీరింగ్ ప్లానింగ్ ఉంటే స్టీల్ వినియోగ భవనాలు పటిష్టంగా నివాసానికి అనువుగా ఉంటాయన్నారు.

అభివృ ద్ధి చెందిన జపాన్, యూఎస్ఏ, యూకే వంటి దేశాల్లో ఇప్పటికే నిర్మాణరంగంలో ఈ పరిజ్ఞానం అందుబాటులో ఉందన్నారు. గ్రౌండ్ ప్లస్ ఐదంతుస్థుల భవనాన్ని ఇంటిరీయర్‌తో సహా 17 రోజుల్లో మేం పూర్తిచేశామని, చదరపు అడుగుకు రూ.900 ఖర్చయిందన్నా రు. మధ్యతరహా బిల్డర్లకు ఇది ప్రయోజకరంగా ఉంటుందని, టెనెంట్ అడ్వాన్స్ ఇచ్చిన తర్వాత నిర్మాణం ప్రారంభించినా.. గడువులోపు పూర్తిచేయొచ్చన్నారు.

అంతేకాకుండా ఆర్థికంగా బిల్డర్లకు వెసులుబాటు ఉంటుందని చెప్పారు. నగర శివారులో మల్టీపార్కింగ్‌తో వాణిజ్య భవన సముదాయం, సింగపూర్ టౌన్‌షిప్, అన్నోజిగూడ ప్రాంతాల్లో 15అంతస్థుల నివాస భవంతులు నిర్మిస్తున్నామని తెలిపారు. సదస్సులో కిర్బీ ప్రతినిధి నవాజ్, వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులు రామకృష్ణ, రామస్వామి, జిందాల్ షంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

'పెప్స్‌కాన్'పై సదస్సు